# అప్పీలు కేసు

## గుండు సుబ్రమణ్య దీక్షితులు

"హలో, చేతక్ ధర ఎంతుందండి ?"

"రండి సార్ కూర్చోండి మీకు తెలియందేముంది, మామూలు పద్ధతే! ఈక్వివలెంట్ డాలర్లిస్తే వెంటనే ఇప్పిస్తాం, రూపాయలు డిపాజిట్ చేస్తే రెండుమూడేళ్లకి బండి రావచ్చు"

"నేనడిగేది బ్లాక్ రేటండి!"

"అదా, పదిహేనున్నర"

"ఎక్స్ షోరూమేనా, సెకండ్‌హాండ్ కాదు గదా!"

"షోరూమ్ దగ్గరేనండి నా టేబిల్‌దగ్గరే మీరు కాష్ ఇచ్చేసి ఆయన బండీ మీదే ఇట్నుంచిటు మీరు రిజిస్ట్రార్ ఆఫీసుకెళ్లి అరగంటలో మీ ఇంటికేసి కెళ్లిపోవచ్చు"

"మరి రిజిస్ట్రేషన్ ఖర్చులు ?"

"మీ రి ద్ద రూ మాట్లాడుకోవటంలో ఉంటుంది అయినా మీరు ఓ నెల ముందర నాకు చెప్తేనే ఇదంతా, లేకపోతే దొరకటం కష్టం మీకు నచ్చిన కలర్ కూడా సెలక్టు చేసుంచుతాం"

"థాంక్సండి!"

* * *

"ఎక్స్‌క్యూజ్‌మి, చేతక్ బ్లాక్ రేటెంతలో కొచ్చిందండి ?"

"పధ్నాలుగువేలు"

"అదేంటండీ! పోయినసారి పదిహేనున్నరని చెప్పారు!"

"అది రెణ్ణెల్లక్రితం ధర!"

"ఇంకా తగ్గొచ్చంటారా ?"

"ఏమో ఎవరు చెప్పగలరు ? ఇవాల్టి రేటిది!"

"బండి దొరకటం కష్టమేమో!"

"అంత కష్టం కాదు"

"థాంక్యూ"

* * *

"జస్టే మినిట్! చేతక్ ధర తగ్గిందట గదా ?"

"యస్సార్!"

"ఎంతలోకొచ్చింది ?"

"పదమూడున్నర దగ్గర ఆగింది."

"అరె! అంత తక్కువలోనా!"

"అవున్సార్, మార్కెట్‌లోకి వెరైటీ లొస్తున్నాయిగదా! అవని, రెండు వెరైటీ లొచ్చాయి ప్రియొచ్చింది సెంటో హండ్రెడ్ సిసి దిగిపోయింది వెస్పా ఎక్స్ ఇకి తొంభై కోట్లు కలెక్ట్ చేసేసింది కంపెనీ వెస్పా పి యల్ గ్రటా ఏవో ఇంకో రెండు దిగ బోతున్నాయి లూనా, హీరోమెజస్టిక్, టి వి యస్, బజాజ్ కంపెనీల ఫిఫ్టీబళ్లు రోలయి పోతూనే ఉన్నాయి అదేదో బాటరీబండి చూసే ఉంటారు గదా ? ఇంత కాంపిటేషన్‌లో చేతక్ ధర తగ్గకేమవుతుంది ? ఏం తగ్గినా తగ్గేది బ్లాక్ రేటే గదా! అసలింకో విషయం · ముప్ఫై, నలభై, డెబ్భై, ఎనభై ఇట్లా రకరకాల సి సి లబళ్లున్నాయి అవ్వన్నీ దిగిపోతే ఇహ చెప్పక్కర్లేదు"

"అంటే ఇంకా తగ్గచ్చంటారా ?"

"ఆఁ, నాలుగైదునెలల్లో పన్నెండుకు, పదకొండుక్కూడా దిగొచ్చు!"

"వాట్, పదకొండుక్కూడానా! వెరీ గుడ్!"

"ఇంతకీ బండీ ఎవరికి, మీకేనా ?"

"అహఁ, నాక్కాదు, నాకుందిలెండి అదుగో, ఆ రోడ్డుమీదే!"

"ఓహో, అమ్మేద్దామనా! తొందరగా కానిచ్చెయ్యటం మంచిది"

"అమ్మకమూ కాదండి బాబూ ?"

"మరేంటి ?"

"నాదొక గొడవ వ్యవహారంలెండి! మా మామగారి దగ్గర్నుంచి తగులు డబ్బు గుంజాలి! వస్తా!"

"చెప్పేదేదో పూర్తిగా చెప్పి వెళ్లిపోండి సార్! ఇదేదో లిటిగేషన్ కేసులాగుంది!"

"యస్, యస్, కరెక్ట్! అప్పీలు కేసు చెప్పమంటారా రెండేళ్లకిందట నా పెళ్లిలో మా మామగారు ఇరవైవేలు కట్నమిస్తానని పైసివ్వొండా పిల్లని నాగొంటగట్టేసాడు మంచి వాణ్ణే గాబట్టి నమ్మకముంచి పిల్లని తెచ్చేసు కున్నాను చూసి చూసి ఏడాదికిందట ఇహ మా శ్లీక కట్నం కలెక్షను విషయం మధ్యవర్తు ముందర పెట్టాను విషయాన్ని వాళ్లు పదహార వేలకి ఫైనల్ చేసారు ఒప్పుకున్నాను, మ మంచివాణ్ణేకదా! కానీ మా మామ ఏం చేసాడ తెలుసా ? 'ఒరేయ్ చెల్లికొడకా సన్నాసీ, డబ్బు డబ్బుగా ఇస్తే పేకాడేస్తావు, నగల్లో ఇస్తే సేఫ్టీలేదు, ఇళ్లస్థలంగా ఇద్దామంటే నువ్వేమో ఇల్లుకట్టి చావలేవయ్యే, ఆ కాస్త చెక్కా అ నిరుపేద కులాలవాళ్లు గుడిసెలేసుకుని మాద టారయ్యే, నేనిచ్చినట్టా, నువ్వు తిన్నట్టా. కన చేతక్ కొనిస్తాను ఇంట్లో బోరుకొట్టకుండా మా అమ్మాయిని పేరంటాలకీ, పెళ్లి పందిళ్ల లోకీ, భజన మందిరాల్లోకీ కాస్త తిప్పుతూండు మా అమ్మాయికి కిరీటం చేయిస్తావని నేనెప్పుడూ ఆశించలేదు ఈ మాత్రం చెయ్యి చాలు నీ జన్మ ధన్యమవుతుంది' అన్నాడు ఇవ్వి ఎంత దారుణంగా అరుణారుణంగా ఉన్నాయండీ... అహఁ, చెప్పండి . సహించాను, ఆ మాటలన్నీ సహించాను . సరే ఇంతకీ ఈ బండీయే ఆ బండీలెండి! ఇప్పుడు నేనెంత అన్యాయమై పోయానో మీ కర్థమైందా ? రెండేళ్లక్రితం ఇవ్వాల్సిన ఇరవైవేలని పదహారుకు తగ్గించి ఏడాదికిందట బండి రూపంలో మా మావ నాకిచ్చాడు అదిప్పుడు సావకాశంగా పదకొండుకు పడిపోతోందని మీరు చెబుతున్నారు .. ఒరిజినల్ లావాదేవీ ప్రకారం డిఫరెన్సు తొమ్మిది వేలు నాకు రావటం న్యాయం! కనీసం మ ధ్య వ ర్తి పరిష్కారం అయినా అయిదువేలు రావాలిగదా !.. అసలుకన్నా వడ్డీ తప్పదుకదా! అర్ధరూపాయి చొప్పునేలెండి . ఏడాదికే అ యి దు వే ల కీ మూ డొం ద లు! వె ర శి అ యి దు వే ల మూడొందలు నాకు హక్కుందా లేదా చెప్పండి? ఆ మధ్యవర్తుల్నే వెళ్లి అడగమంటాను .. వస్తాన్సార్ పదకొండుకన్నా ఇంకా తగ్గితే మాత్రం చిన్న ఫోనొకటి, ట్రిబుల్ టూ కి కొట్టండి — మా బాంకు ఫోన్లెండి — మీ మేలు మర్చిపోను నా అప్పీల్లో అంకెలు మార్చు కుంటాను వస్తాన్సార్!"

"మరి మీరు ఏడాదిబట్టీ బండి అనుభవిం చారు గదా, దానికీ ఈ సొమ్ముకీ చెల్లన్వదా ?"

"ఏంటీ, అనుభవం ఖరీదు అయిదు వేల మూడొందలా! దారుణం! కావలిస్తే ఓ అరవెయ్యో, వెయ్యో తగ్గించుకోమనండి దట్సాల్!"

"ఒకవేళ బండి ధర ఏ ఇరవై వేలకో పెరిగుంటే నాలుగు వేలు మీరు మీ మామగారి కిచ్చేవారా ?"

"అహ్హహ్హహ్హహ్హహ్హా! మీరు భలేవా రండీ! ఇక్కడొక జగత్సత్యముంది కల్ప వృక్షమూ, కామధేనువూ, పాలసముద్రమూ — ఇవ్వి వన్ వే ట్రాఫిక్ సూత్రాన్ని పాటిస్తూం టాయి మన కిస్తూంటాయేగాని, మందగ్గిర

పుచ్చుకోవు! పిల్లనిచ్చిన మామ కామధేనువు లాంటివాడు పిండుకోటమే మన పని మనం ఎదురివ్వక్కర్లేదు . ఇహిహిహి.. వస్తానార్ !''

''ఇంతకీ మీ మామగారి పేరేంటన్నారు?''

''వజ్రాల నవనీతం !''

''నవనీతంగారా, చంపేసారు పొండి! ఆయనకి నేనేగదండీ నా బండిని తొమ్మిదివేల కమ్మింది! రంగేయించిం తర్వాత దాన్ని మీకిచ్చారన్నమాట !''

''ఆఁ, తొమ్మిదివేలా! ఎంత అన్యాయం! అయితే . ఆయన నాకిప్పుడు ఏడువేలూ ప్లస్ వడ్డీ బాకీ అన్న మాట !''

''అసలు సార్, అయిదేళ్ల క్రితం ఈ బండిని నేను కొన్నప్పుడే సెకండ్‌హాండ్‌ది !''

''వ్వాట్ !''

''అసలు నవనీతంగారు మీకు ఇరవై వేలూ ఇవ్వాలనే మీ పెళ్లయిన నెలరోజులకి డబ్బు తీసుకుని బయల్దేరార్ట మీరుంటున్న ఇల్లు మీరు చెప్పినట్టు మీ స్వంతిల్లు కాదని తెలిసింది. ఆయనకీ చిరాకొచ్చింది ''

''అయితే ఆయనకేం నష్టం ?. ఆయన కూతుర్ని ఏలుకునేది నేనా, ఇల్లా ?''

''ఆయనసలివ్వడేమోనని భయపడి మీరు మధ్యవర్తుల్ని పెట్టుకున్నారు గదా! వాళ్ల మాటకీ ప్రెస్టేజికి కట్టుబడి మీకిద్దామని పదహారు వేలూ సిద్ధం చేసుకునేసరికి ఓ సుప్రభాతంలో మీరు మొదట్నుంచీ చెప్పకున్నట్టు మీ క్వాలిఫికేషను డిగ్రీ కాదనీ, టేన్త్‌క్లాసనీ కూడా తెలిసిపోయి ఆయనకి మతిపోయి, తిక్కరేగిపోయింది. సెకండ్‌హాండ్ బండీ కోసం తత్‌క్షణం ఊరంతా వెతికి వెతికి నా దగ్గరున్న బండీని తొమ్మిదివేలకి కొనేసాడు పదహారు వేలయిందని చెప్పి మీకిచ్చేసాడు.''

''ఓర్నాయనో, ఎంత పన్చేసాడు! ఆయన కూతురు కాపరం చేసేది నాతోనా, డిగ్రీ కాగితంతోనా ? .. దిస్ ఇజ్ సింపుల్ డిసీట్, ట్రిక్, ఫేక్, కన్నింగ్! ఎడల్టరీ, హిపాక్రసీ, హాండ్ గివింగ్, వాట్‌నాట్ ! .. తతక్షణం ఆయన అంతు తేల్చుకుంటాను ఇంతకి తెగిస్తాడా! . హూఁ!''

''తేల్చుకోండి, తేల్చుకోండి, ఆయనిప్పుడు లాయరు గారింట్లో ఉన్నాడు ''

''లాయరుగారింట్లోనా, ఎందుకూ ?''

''ఎందుకా, బండి రిజిస్ట్రేషను చేస్తున్నప్పుడు రాతలో మీరు ఆయనకి దొరికిపోయారుట మీరు సెంట్రల్ బాంక్ ఆఫ్ ఇండియాలో పన్చేస్తున్నట్టు ఆయనెదురుగా రిజిస్ట్రార్ ఆఫీసులో అప్లికేషను రాసిచ్చార్టగా! మిమ్మల్ని కలవటం కోసం ఆయన నిన్న బాంక్ కెడితే మీరు వర్క్‌చేస్తున్నది ఆ బాంక్‌లో కాదనీ, కోఆపరేటివ్ సెంట్రల్ బాంక్‌లోననీ తేలింది! రామబాణంలాగా ఆయన రిజిస్ట్రార్ ఆఫీసుకెళ్లిపోయి మీ స్వహస్తాలో రాసిన అప్లికేషను తాలూకు ఫొటోస్టాట్ కాపీని సంపాదించేసాడు, తననీ, బాంకీనీ మోసం చేసినట్టు మీ మీద కేసు పెట్టపోతున్నాడు వింటున్నారా ?''

''ఊఁ''

''ఆయన స్కూటర్ని ఆయనకిచ్చేస్తేనేగాని మిమ్మల్ని వదిలేట్టు లేదు !''



'' ''

''అరె, అదేంటి, మాటాపలుకూ లేకుండా అట్లా హఠాత్తుగా లేచెళ్లిపోతున్నారేంటి సార్, మీ అప్పీలు కేసెప్పుడు పెడతారు ? మీరు కుడి రోడ్డుకెళుతున్నారేంటి సార్! లాయర్ గారిల్లు ఎడమ రోడ్డులోనండి బాబూ! ఇటు, ఇటు ప్ప ఇప్పట్లో ఇంకీ చుట్టుపక్కల కనిపించడు కాబోలు, పూర్‌ఫెలో! '' ★